దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్, నాయకులు

జవహర్‌నగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ బర్త్‌డే వేడుకలను పురస్కరించుకుని జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అంబేద్కర్‌నగర్ బస్టాండ్ వద్ద దివ్యాంగులకు ఆదివారం వీల్ చైర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈస్ట్ జవహర్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు, పశ్చిమ శాఖ అధ్యక్షుడు కమలాకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, నాయకులు మహిపాల్‌రెడ్డి, శంకర్, చంద్రమౌళి, లక్ష్మీనారాయణ, రాజు, సన్నీ, రామ్‌నాయక్, జ్ఞానేశ్వర్‌గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మేడపాటినగర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా రాజు



ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మేడపాటినగర్ వడ్డెర సంఘం నూతన కమిటీని పట్టణంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివరాత్రి రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీను, రాజు, ప్రధాన కార్యదర్శిగా రవి, సంయుక్త కార్యదర్శిగా నరేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా యాకయ్య, కోశాధికారులుగా జంపయ్య, శ్యాంరాజ్, మహేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. వడ్డెరల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

'ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి'



పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కీసరగుట్ట వరకు ఆదివారం ఉద్యమకారులు చేపట్టిన పాదయాత్రలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు పాల్గొన్నారు.

తాళ్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ




చీరలు పంపిణీ చేస్తున్న చంద్రారెడ్డి, శ్రీనివాస్

కీసర: నాగారం తాళ్లూరి ఫౌండేషన్ తాళ్లూరి మంజుల, శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో సత్యానారాయణ కాలనీలో శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి, షిర్డి సాయిబాబా, పోచమ్మ ఆలయంలో మున్సిపల్ మహిళా సిబ్బందికి మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, దేవస్థాన చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్య హరగోపాల్, సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉమాశంకర్, పవన్, వేదవతి తదితరులు పాల్గొన్నారు.

నూతన్‌కల్‌లో భగవద్గీత ప్రచారం



మేడ్చల్: ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని నూతన్‌కల్‌లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామంలో భగవద్గీత పై ప్రచారం నిర్వహించి, గీతసారాన్ని, గీత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు గిరి, కుమార్, నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మహాచండీ దేవీ అవతారంలో అమ్మవారు



రాజరాజేశ్వరి దేవీ అలంకరణలో గడిమైసమ్మ



కీసరగుట్టలో శ్రీమహాలక్ష్మీ దేవీ అలంకరణలో ..



అన్నోజిగూడలో చండీయాగం ..

వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

నియోజకవర్గవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పలుచోట్ల హోమాలు, అన్నదానాలు పెద్ద ఎత్తున నిర్వహించారు.

–మేడ్చల్, జోన్ బృందం



దమ్మాయిగూడలో పూజల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి



జవహర్‌నగర్‌లో పూజల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్



కాచవానిసింగారం డ్రీమ్‌హోమ్స్ కాలనీలో ..



పూడూర్‌లో అన్నదానంలో భక్తులు

ఆపదలో ఆదుకోవడం అభినందనీయం



ఆర్థిక సాయం అందజేస్తున్న వెంకట్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు

ఘట్‌కేసర్: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అభినందనీయమని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి అన్నారు. భర్తను కోల్పోయిన స్వీపర్ లక్ష్మికి స్థానిక ప్రెస్‌క్లబ్ విన్నపం మేరకు ఎన్ఎఫ్‌సీనగర్ సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆదివారం రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుందర్‌రావు, కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు వీరారెడ్డి, దేవేందర్, రామయ్య, ఐలయ్య, బంగారుబాబు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి గోవింద్‌రాజ్, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహ, సభ్యులు కె రమేశ్, భూపాల్, శ్రీనివాస్, జి రమేశ్, రాజు, నర్సింగ్‌రావు, కిరణ్ పాల్గొన్నారు.

గురుకుల్ మైదానంలో బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘట్‌కేసర్: జన చైతన్య సేవా సమితి వ్యవస్థాపకుడు, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గురుకుల్ క్రీడా మైదానంలో ఆదివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్కొక్క పూలతో 15 ఫీట్ల బతుకమ్మను పేర్చి వేదిక వద్ద పెట్టి ఆడిపాడారు. అనంతరం నీటి కుంటలో నిమజ్జనం చేశారు. ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, బీబ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావనీజంగయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణముదిరాజ్, ఇన్‌స్పెక్టర్ బాలస్వామి హాజరు కాగా మాజీ కౌన్సిలర్లు శశికళ, రమాదేవి, సంగీత, నర్సింగ్‌రావు, రవీందర్, జన చైతన్య సేవా సమితి అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి సురేశ్, మహిళలు పాల్గొన్నారు.

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల నూతన కార్యవర్గం

రామంతాపూర్: తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల రామంతాపూర్ విభాగం కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక సీనియర్ సిటిజన్ భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేదారేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా రాజమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆదినారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీగా బంగారు నాయుడు, ట్రెజరర్‌గా రంగారావు, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా డాక్టర్ నాగరాజు, పద్మారెడ్డి, సదానందగౌడ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, లక్ష్మణ్, దాస్‌గౌడ్, రంగయ్య, మల్లేష్‌చారి, ప్రధాన సలహాదారుగా కపిలేశ్వరరావు ఎన్నికయ్యారు.

టీజీ సీపీ గేట్ ఫస్ట్ ఫేజ్‌లో 20,467 సీట్లు కేటాయింపు

లాలాపేట: తెలంగాణ స్టేట్ లెవల్ కామన్ పోస్టు గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్టు(టీజీ సీపీగేట్-2025)కు సంబంధించి పలు పీజీ కోర్సుల్లో చేరేందుకు మొదటి ఫేజ్‌లో 20467 సీట్లు కేటాయించినట్లు సెట్ కన్వీనర్ ఆదివారం మీడియాకు తెలిపారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ ఉమెన్స్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ వర్సిటీ, డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీల్లో 2025–26 విద్యా సంవత్సరానికి ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ కోర్సుల్లో చేరడానికి 28145 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ ఇవ్వగా మొదటి ఫేజ్‌లో 20467 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ మొదటి దశలో సీట్లు పొందిన వారు ఆన్‌లైన్ ద్వారా నిర్ణీత ఫీజు చెల్లించి ఆయా కళాశాలల్లో వచ్చే నెల 8 లోగా రిపోర్టు చేయాలని సూచించారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

మేడ్చల్‌రూరల్: విద్యుదాఘాతంతో కార్మికుడు మృతిచెందాడు. పోలీసులు, తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ పరిధి గౌడవెల్లికి చెందిన జీవంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నాడు. ఇందులో భాగంగా షెడ్ పనులు చేపట్టి, వాల్ పార్టిషియన్ పనిని కాంట్రాక్టర్‌కు అప్పగించాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమురోహ జిల్లాకు చెందిన సోయల్ (21) తోటి కార్మికులతో కలిసి ఆదివారం పని చేసేందుకు వచ్చాడు. పనిలో భాగంగా విద్యుత్ తీగలను మిషన్‌కు కలుపుతుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమికంగా విచారణ చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



సోయల్ మృతదేహం

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



ఘట్‌కేసర్: పట్టణంలోని గురుకుల్ మైదానంలో శ్రీ భవానీ నవరాత్రి ఉత్సవ సమితి, మెడికవర్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. పలు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ భవానీ ఉత్సవ సమితి నిర్వాహకులు విక్రాంత్‌రెడ్డి, శివప్రదీప్‌రెడ్డి, పవన్, సుభాష్, రాము, వినయ్‌రెడ్డి, అనిల్, రమేశ్, శ్రీధర్, రాంరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం



బోడుప్పల్: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం కృషిచేద్దామని మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 23వ డివిజన్ పరిధిలోని మల్లయ్యనగర్ కాలనీలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పార్కులు, ఓపెన్‌జిమ్‌ల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం ప్రశాంతమైన జీవనం కొనసాగించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

భగత్‌సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి

కుషాయిగూడ: హెచ్‌బీకాలనీలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూత్ ప్రతినిధులు గుమ్మడి జంపాల్ రెడ్డి, పూస రమేష్, రవీందర్‌రెడ్డి, చింటు యాదవ్, లింగనాయక్, శేఖర్, మహేష్, లోకేష్, బాలు, వంశీ తదితరులున్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మల్కాజిగిరి: డీవైఎఫ్ఐ మల్కాజిగిరి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు బొబ్బర శ్రీనివాస్, రాజ్‌కుమార్, చైతన్య, మోహన్, సాయికుమార్, పరశురాం పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

గౌతంనగర్: డివిజన్ ఓల్డ్ మిర్జాలగూడలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ట, ఉత్సవ స్వామి అభిషేకం, హోమం, డోలోత్సవం ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ సేవ భక్త బృందం, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవం



సందేశమిస్తున్న వక్తలు



పాల్గొన్న సభ్యులు

కీసర: చీర్యాల పీఐ గార్డెన్స్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవం, విజయదశమి ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. తెలంగాణ ప్రాంత కార్యదర్శి మావుడూరు సూర్యనారాయణమూర్తి హాజరై మాట్లాడుతూ.. 1925 సంవత్సరంలో డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ స్థాపించారని, ఈరోజు దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ విస్తరించిందన్నారు. అంతేగాకుండా సమాజ నిర్మాణంలో కూడా ఆర్ఎస్ఎస్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో కీసర నగర కార్యవాహ చిందం ఆంజనేయులు, బస్తీ ప్రముఖ్ ఏలూరి ప్రవీణ్‌కుమార్, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

మేడ్చల్: ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని కృష్ణవేణి స్కూల్ ఆవరణలో ఆదివారం విజయదశమి ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రముఖ్‌లు పాల్గొని ప్రసంగించారు. హిందువుల ఐక్యత, క్రమశిక్షణ, సేవ లాంటి కార్యక్రమాలతో పాటు దేశ సేవలోనూ భాగస్వాములవుతున్నామన్నారు. జాతీయ భావంతో దేశాన్ని ఐక్యంగా నడపడంలో సంస్థది కీలక పాత్ర అని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ గురుస్వామి రాజేశ్వర్ గుప్తా, వక్త లక్ష్మీధర్, బాగ్ సహ శారీరక్ ప్రముఖ్‌లు, ఆర్ఎస్ఎస్ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పట్టణంలో..

ఘట్‌కేసర్: విజయదశమికి ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా పట్టణంలోని గురుకుల్ మైదానం, బ్రూక్‌బాండ్ స్కూల్ శివాజీ కాలనీ, శివరెడ్డిగూడలోని వీరాంజనేయ ప్రసన్నంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రూక్‌బాండ్ స్కూల్ శివాజీ కాలనీలో వక్త రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. దేశం మేలు కోసం రోజుకు గంట సమయం శాఖకు కేటాయించి బలోపేతం చేయాలన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొందరు దుష్టశక్తులు ఎదురు చూస్తున్నాయని, మనలోని స్వార్థం, అనైక్యతే విదేశీ పాలనలోకి నెట్టాయన్నారు. దేశ శాంతి కోసం లక్షలాధిగా స్వయం సేవకులను తయారు చేయాలిసన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



చీర్యాలలో ..

బలహీన వర్గాల దిక్సూచి అంబేడ్కర్



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న రవి

ఘట్‌కేసర్: బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల దిక్సూచి అంబేడ్కర్ అని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడంతోనే మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాసు, వెంకటేశ్, నర్సింగ్‌రావు, సత్యం, శ్రీనివాస్, రాజేశ్‌కుమార్, నారాయణ, రవి, గణేశ్, జగదీశ్, శ్రీరామ్, ఆనంద్, నిఖిల్, విష్ణు, భరత్‌కుమార్, అఖిల్, ముఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నత్తి మైసయ్య

బోడుప్పల్: బీసీలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు కృషి చేయాలని అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. బోడుప్పల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఆయన 345 జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం శుభపరిణామమన్నారు. గత 60 ఏళ్లుగా బీసీలు తమ హక్కులు, రాజకీయ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నారన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి వారి కలను సాకారం చేశారన్నారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించేందుకు బీసీలు కృషి చేయాలన్నారు. రాపోలు శ్రీరాములు, కామగల్ల బాబు, యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, యేసురాజు, రాకేష్, స్వామి, ప్రవీణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



హరీశ్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న గురుకుల కాంట్రాక్టర్లు

మల్లాపూర్: గత 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న గురుకులాల డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయించాలని మాజీమంత్రి హరీశ్‌రావుకు గురుకుల కాంట్రాక్టర్స్ జేఏసీ రాష్ట్ర కమిటీ సలహాదారులు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్‌లు అందజేశారు. గత ప్రభుత్వం 2 నెలలకోసారి బిల్లులు విడుదల చేస్తే నేడు ఆరు నెలలు కూడా ఒక్క రూపాయి కుడా ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. సుమారు రూ.వేయి కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. గురుకుల కాంట్రాక్టర్స్ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశోక్‌బాబు, హరిబాబు, శేఖర్‌రెడ్డి, విష్ణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తా



ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మారుతీకాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన చర్లపల్లి డివిజన్, మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్, అధ్యక్షుడు శ్యామల బిక్షపతి వంశరాజ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, కోశాధికారి తాళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుధాకర్, రమణ, నవీన్‌బాబు, శ్రీకాంత్‌రెడ్డి, శోభన్‌చారి, పుండరీకం, నవీన్‌నాయక్, జగదీష్‌గుప్తా తదితరులున్నారు.

అలరించిన దాండియా నృత్యం



రామంతాపూర్: స్థానిక పూర్ణంలో గుజరాతి, మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం సాయంత్రం దాండియా నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళలు, పురుషులు, చిన్నారులు కలిసి ఆనందంగా గడిపారు. గత 35 ఏళ్లుగా దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా దాండియా నృత్యాలు నిర్వహిస్తున్నామన్నారు. దాండియా నత్యాలను మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.